ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయం


తిమ్మనపాలెంలో టీడీపీ నాయకులను పార్టీలకి ఆహ్వానిస్తున్న చిన హనిమిరెడ్డి


అద్దంకి: రాజీనామా చేసి హనిమిరెడ్డికి సంఘీభావం తెలుపుతున్న వలంటీర్లు

- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు
- పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

మేదరమెట్ల: రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రతిఒక్కరికి లబ్ధి చేకూర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారు అద్దంకిలో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. గ్రామానికి చెందిన అన్నంగి దేవానందం ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తాము అన్ని విధాలుగా కృషి చేస్తామని పార్టీలో చేరివారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి వలంటీర్ల సంఘీభావం

అద్దంకి రూరల్: మండలంలోని జార్లపాలెం, చెరువుకొమ్ముపాలెం గ్రామాలకు చెందిన వలంటీర్లు 12 మంది గురువారం రాజీనామాలు చేసి అద్దంకి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డికి సంఘీభావం తెలిపారు. కలవకూరు గ్రామానికి చెందిన 15 మంది, వెంకటాపురం గ్రామానికి చెందిన ఏడుగురు, గోపాలపురంలో నలుగురు, గోవాడలో చెందిన ముగ్గురు వలంటీర్లు రాజీనామా పత్రాలు ఎంపీడీవో సత్యనారాయణకు అందజేశారు.

బల్లికురవ: ముక్తేశ్వరం, గుంటుపల్లి, అంబడిపూడి గ్రామాలోని 38 మంది వలంటీర్లు సచివాలయ సెక్రటరీలకు రాజీనామ పత్రాలు అందజేశారు. ఆయా గ్రామాల్లోని నేతలతో కలిసి వెళ్లి అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమాల్లో ఆయాగ్రామాల నేతలు మాదాల శివన్నారాయణ, మద్దినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ముక్తేశ్వరంలో సెక్రటరీకి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమ ప్రభుత్వమిది


ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న కరణం గీత, గోరంట్ల సుధారాణి


కొత్తపేటలో దుకాణదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కుమార్తె శాంతిప్రియ

- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ సతీమణి కరణం గీత
- పాల్గొన్న ఎమ్మెల్యే కరణం కుమార్తెలు గోరంట్ల సుధారాణి, వడ్లపట్ల శాంతిప్రియ

చీరాల: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి రాష్ట్రంలో గెలిపించాలని చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కుమార్తెలు గోరంట్ల సుధారాణి, వడ్లపట్ల శాంతిప్రియలు ఓటర్లను కోరారు. గురువారం వేటపాలెం మండలంలోని కొత్తపేట గ్రామంలో కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటిని, ప్రతి ఒక్కరిని, ప్రతీ వ్యాపార దుకాణాలను సందర్శించి గత ఐదేళ్లుగా సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ చీరాల నియోజకవర్గాన్ని అన్నీరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన కరణం కుటుంబానికి ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో స్వర్ణయుగ సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయన్నారు. చీరాల నియోజకవర్గంలో కనివినీ ఎరుగని రీతిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో నిలిచామన్నారు.

చీరాలను సుందరంగా తీర్చిదిద్దాం..

నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన సేవలందించామని, నియోజకవర్గంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండాఎమ్మెల్యే కరణం బలరాం, వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెంకటేష్‌లు సుపరిపాలన అందించారన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికి అందించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే కరణం, వెంకటేష్‌లు ఎంతో కృషి చేశారన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించారన్నారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, కో-ఆప్షన్ సభ్యురాలు కోడూరి నాగజ్యోతి, షేక్ ఫాతిమా, షేక్ కబీర్, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ,శివ పార్వతి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వెంకటేష్ గెలుపునకు సమష్టిగా కృషి


వెంకటేష్‌కు మద్దతు ప్రకటిస్తున్న సర్వోదయ కాలనీ ప్రజలు


విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

- మద్దతు తెలిపిన సర్వోదయ కాలనీ ప్రజలు

చీరాల: చీరాల ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపుకు సమష్టిగా కృషి చేయడంతో పాటుగా మీ వెంటే మా పయనం అంటూ వేటపాలెం మండలం సర్వోదయ కాలనీ ప్రజలు తమ మద్దతు ప్రకటించారు. గురువారం రాత్రి సర్వోదయ కాలనీ మాజీ మెంబర్ కప్పల హేన, తేళ్ల నరసింహా, అనపర్తి ఏసోబు, బి.సురేష్, ఎ.ఏసుబాబు, డి.ఆకాష్, టి.రవి, మరి కొందరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెంకటేష్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది బడుగు, బలహీనవర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్ననలను పొందారన్నారు. గత ప్రభుత్వం కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువ అయ్యాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందరికి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఎన్నికలలో చీరాల్లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉన్నారు. వెంకటేష్ మున్సిపాలిటీలోని 20వార్డు అమరావారి వీధిలోని ప్రాచుర్యం కలిగిన గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల నుంచి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, కల్లగుంట అంజమ్మ, లీలాధర్, శ్రీనివాసరావు, సుబ్బారావు, బాలు, సురేష్, రామకృష్ణ, రోశయ్య తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల జోరు ప్రచారం


పందిళ్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మార్టూరు విజయనగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


బూదవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం
- పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

వేటపాలెం: చీరాలలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉండాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా మండలంలోని పందిళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల శ్రేయస్సుయే ధ్యేయంగా, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, వెంకటేష్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రజల మెప్పు పొందారన్నారు. నిరాడంబరంగా, అతి సామాన్యునిలా ప్రజలతో మమేకమవు తున్న కరణం వెంకటేష్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా భరత్ రెడ్డి, ఆర్బీకే చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరులో బాలాజీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం

మార్టూరు: పర్చూరు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థికి మద్దతుగా మార్టూరులో నాయకుల ప్రచారం ఊపందుకుంది. ఎండ, వడగాలులు సైతం లెక్క చేయకుండా స్థానిక నాయకులు విజయనగర కాలనీలోని గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు గుర్తు చేస్తూ అవగాహన కల్పించారు. మే 13వ తేదీన జరుగనున్న ఎన్నికలలో పర్చూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజీ, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా నందిగం సురేష్‌లకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, ఉప సర్పంచి కాకోలు రామారావు, ఎస్సీ సెల్ కన్వీనర్, అట్లూరి సుకుందరావు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, వార్డు నెంబరు గుంజి ఆంజనేయులు, కొమెర సుబ్బయ్య, బండి రామయ్య, రాజా నాయక్, మోషే నాయక్, చిమ్మిరి బండ శ్రీను, గొట్టిపాటి ఆనంద్, కొండ మస్తాన్, అట్లూరి జయపాల్, దానియేలు, వెంకయ్య, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి మద్దతుగా..

జే పంగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అర్హులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపీ తేళ్ల నాగమ్మ, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు అన్నారు. మండల పరిధిలోని బూదవాడ గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం గ్రామ ఉపసర్పంచ్ గాదే బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న పానెం చిన హనిమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, గ్రామ సొసైటీ అధ్యక్షులు పులకండం అంజిరెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మేదరమెట్లలో ఎన్నికల ప్రచారం

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డితో పాటు వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, గ్రామ నాయకులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

పొలంలో ఆరబెట్టిన పొగాకు చోరీ

యద్దనపూడి: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పొగాకు పంటను గుర్తుతెలియని దుండగులు చోరీ చేస్తున్నారు. పొగాకు ఆరబెట్టేందుకు పందిళ్లపై ఉన్న పొగాకు తాళ్లను రాత్రి సమయాల్లో తీసుకువెళ్లటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన పత్తిపాటి రాంబాబుకు చెందిన 10 క్వింటాళ్ల పొగాకు చెక్కులను గురువారం తెల్లవారుజామున ఆటోలో వచ్చిన ఐదుగురు దుండగులు తీసుకువెళ్లారు. గమనించిన స్థానికులు బిగ్గరగా అరవటంతో సరుకుతో సహా పరారయ్యారు. అలాగే చింతపల్లిపాడు గ్రామానికి చెందిన టంకసాల భావన్నారాయణకు చెందిన 8 క్వింటాళ్ల పొగాకు చెక్కులను రెండురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దీంతో రైతులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవి చౌదరి తెలిపారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా


రాజీనామాలు చేసిన చింతపల్లిపాడు వలంటీర్లు

మార్టూరు: మండలంలోని వలపర్ల గ్రామంలో గురువారం 30 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న గ్రామ వలంటీర్ల వ్యవస్థను టీడీపీ నాయకులు కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తాము రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. వలపర్ల వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ అజీమ్, తవ్వా రవి, రాజు, నజీర్, అంకమ్మరావు, ఇస్మాయిల్, లోకనాథం, కాళహస్తి కృష్ణమూర్తి తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో జి. నితిన్‌కు ఆయన కార్యాలయంలో అందచేశారు.

యద్దనపూడి: మండలంలోని యనమదల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతపల్లిపాడు సచివాలయంలోని 9 మంది వలంటీర్లు గురువారం ఎంపీడీఓ శివసుబ్రమణ్యంకు రాజీనామా పత్రాలను అందజేశారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న తమ పట్ల ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇక నుంచి వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. వీరి వెంట పార్టీ సీనియర్ నాయకుడు జంపాని కోటేశ్వరావు, కర్లపూడి సుధాకర్, నాగేంద్ర, కామేశ్వరావు తదితరులు ఉన్నారు.


మార్టూరు ఎంపీడీవోకు రాజీనామా పత్రాలు అందచేస్తున్న వలపర్ల వలంటీర్లు

ఎమ్మెల్యే అంటేనే మోసం


తిరిగి వైఎస్సార్ సీపీలో చేరిన 3వ వార్డు కార్యకర్తలు

అద్దంకి రూరల్: టీడీపీ నాయకులు కొందరు మోసపూరిత మాటలు చెప్పి ఎమ్మెల్యే రవికుమార్ వద్దకు తీసుకెళ్లి బలవంతంగా టీడీపీ పార్టీ కండువాలు కప్పి వేయించారని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ఫొటోలు తీసి వాట్సప్ గ్రూపుల్లో పెట్టారని తాము వైఎస్సార్ సీపీని వీడలేదని ఎప్పటికీ వైఎస్సార్ సీపీలోనే ఉంటామని అద్దంకి పట్టణంలోని మూడో వార్డుల్లోని కార్యకర్తలు గురువారం రాత్రి తెలిపారు. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ పానెం చిన హనిమిరెడ్డి గెలుపునకు కృషిచేస్తామని తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వైకుంఠం రవి సమక్షంలో పార్టీలో చేరారు.

ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు

బల్లికురవ: వినియోగదారులకు కావాల్సిన వస్తువులను ఎమ్మార్పీకి మించితే చర్యలు తప్పవని చీరాల తూనికలు, కొలతల శాఖాధికారి నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం బల్లికురవలోని పలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అధిక ధరలకు విక్రయిస్తున్న మూడు దుకాణాదారులపై కేసులు నమోదు చేశారు. అమ్మే వస్తువులపై తయారీ తేదీ, గడువు తేది కచ్చితంగా ఉండాలన్నారు. గడువు తేదికి మించిన వస్తువులు అమ్మితే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి వచ్చి వేసవి తాపాన్ని తీర్చే శీతల పానియాలు తాగవద్దన్నారు.

సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి తొలిమెట్టు

- వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశం
- పాల్గొన్న పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ


పార్టీ నాయకులతో మాట్లాడుతున్న పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

కారంచేడు: రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలే ప్రతి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి తొలిమెట్టుగా నిలుస్తాయని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. గురువారం ఆయన చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోని నాయకులతో సమన్వయంగా పనిచేస్తూ పార్టీ విజయానికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ సారి పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. యడం బాలాజీని గెలిపించడానికి, పార్టీ విజయానికి కట్టుబడి ఉన్నామన్నారు. మన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణ స్వీకారం చేయించుకొనే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రతిపక్ష నేతలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు జగనన్నను ఓటు వేసి ఆయన రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కారంచేడు మండలంలో ఒకరిద్దరు పార్టీలు మారినంత మాత్రాన పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదనరావు, ఎంపీటీసీ సభ్యులు కట్టా బాబు, దగ్గుబాడు ఎంపీటీసీ షేక్ మౌలాలీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దాతల శ్రేయస్సుతోనే అభ్యున్నతి



సన్మానం అందుకున్న ప్రముఖులు, నాట్యకారిణులు

అద్దంకి: దాతల బాగుంటేనే సమాజ అభ్యున్నతి జరగుతుందని వ్యాఖ్యాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 17,18వ తేదీన మండలంలోని కలవకూరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు, సామాజిక సేవా మూర్తుల సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సభకు వేలమూరిపాలెం అభివృద్ధి కమిటీ గ్రామ కో ఆర్డినేటర్ వెలనాటి మల్లికార్జునరావు అధ్యక్షత వహించాడు. దీనిలో భాగంగా గత రెండు మూడు దశాబ్దాల నుంచి సామాజిక సేవా రంగంలో సేవలందించిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశేషమైన సేవలందించిన 14 మందికి సేవా బంధుతో సత్కరించారు. వారిలో రోటరీ మాజీ అధ్యక్షుడు రుద్రయ్య, చిన్న మురళీ కృష్ణ, లక్ష్మీనారాయణ, శేషారెడ్డి, డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు, పంతంగి జోతియ్య, రావూరి రంగయ్య, శ్రీలక్ష్మి, శ్రీరామచంద్రమూర్తి, దివాకరదత్తు, ఉమా అన్నపూర్ణ, సయ్యద్ మౌలాలి, త్రిమూర్తులు ఉన్నారు.